# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం
25 జనవరి 2026


## భక్త రామదాసు దక్కని గౌరవం..!

**పాలేరు జనవరి 24( నినాదం)**



భక్త రామదాసు (కంచెర్ల గోపన్న, 17వ శతాబ్దం) శ్రీరాముని భక్తుడు, గొప్ప కవి మరియు సంగీతకర్త, తెలుగు సంప్రదాయంలో ముఖ్యమైన వ్యక్తి, భద్రాచలంలో సీతా రామచంద్రస్వామి ఆలయాన్ని నిర్మించారు, మరియు "దాశరథి శతకం" వంటి భక్తి కీర్తనలు రచించారు, ఇవి తెలుగు సంస్కృతి మరియు కర్ణాటక సంగీతంలో చెరగని ముద్ర వేశాయి, ఆయన జీవితం భద్రాచలంతో ముడిపడి ఉంది, మరియు ఆయన కీర్తనలు, ఆలయ నిర్మాణం ఆయన భక్తికి నిదర్శనాలు. రెండు సంవత్సరాలయిన వెలుగులోకి వచ్చిన భక్త రామదాసు తొలి విగ్రహముకు దక్కని గౌరవం చారిత్ర కథ పరిశోధన బృందం రామదాసు విగ్రహం అని తెలిపారు నేను కేవలం పరిశోధనలకు సహకరించాను వారి వంశీలు కూడా అంగీకరించి విగ్రహం సేకరించి కృతజ్ఞతలు తెలిపారు కానీ నేను బలవంతం చేసి మా నేలకొండపల్లిలోనే ఉండాలి రామదాసు మందిరంలో ఉంటే ప్రతి ఒక్కరికి దర్శించుకుంటారు గుర్తింపు ఉంటదని ఇక్కడే ఉంచారు. భద్రాచలం దేవాలయంలో ఉంచితే దేవస్థానముకు వచ్చినవారు దర్శనంతో పాటు ప్రపంచముకు తెలుస్తుంది కానీ కేవలం పసుమర్తి శీనుకి పేరు వస్తుంది అని ఒక విషయంతో రామదాసు విగ్రహం కు గుర్తింపు ఇవ్వకుండా కుట్ర చేస్తున్నారు. కనీసం ఉత్సవాల సమయంలో ఆయన కూడా శుభ్రపరచి నూతన వస్త్రాలతో అలంకరణ కూడా చేయలేదంటూ ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన పసుమర్తి శీను తెలిపారు.



## చీకటికి చెక్... వేంపేట్‌లో వెలుగులు

**నూతన వీధిదీపాల ఏర్పాటు... గ్రామస్తుల హర్షం**

**మెట్‌పల్లి, జనవరి :24 (నినాదం)**

మెట్‌పల్లి మండలం వేంపేట్ గ్రామంలో పనిచేయని వీధిదీపాల స్థానంలో నూతన వీధిదీపాలను ఏర్పాటు చేశారు. చాలా రోజులుగా గ్రామంలో ఈ సమస్య కొనసాగుతుండగా, ఇటీవల నూతనంగా ఎన్నికైన పాలకవర్గం దీనిని గుర్తించి వెంటనే పరిష్కరించింది. దీంతో గ్రామంలో వెలుగులు వెల్లివిరిసి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వీధిదీపాల ప్రారంభ కార్యక్రమంలో సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్‌కుమార్, ఉపసర్పంచ్ అల్లూరి సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు. వారితో పాటు వార్డు సభ్యులు చంద్రాచారి, దశకంఠ రాజు, జెల్ల శ్రీనివాస్ యాదవ్, నలిమెల అంజిరెడ్డి, గోరుమంతుల రఘు, మారంపెల్లి లత రమేష్, బక్కి సోని కల్యాణ్, అలాగే గ్రామస్థులు శ్రీరాముల పురుషోత్తం, ఎలేటి చిన్నముత్యం రెడ్డి, కొట్టాల శ్రీనివాస్ రెడ్డి, ఇప్ప జలంధర్, బింగి గంగాధర్, న్యావతాబాద్ రమేష్, ఏలేటి వినోద్ రెడ్డి, డాక్టర్ రమేష్, చిట్యాల ఉదయ్, పంచాయతీ కారోబార్ భూమాచారి, ఎలక్ట్రీషియన్ దినేష్, వర్కర్ రాజం తదితరులు హాజరయ్యారు.

## డిటిఎఫ్ జమ్మికుంట మండల
## నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా వేణుమాధవ్, సంపత్**
**పెన్షనర్స్ బకాయిలు వెంటనే చెల్లించాలి**
**డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు...ఆవాల నరహరి**

**జమ్మికుంట, జనవరి 24 (నినాదం)**



జమ్మికుంట మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ జమ్మికుంటలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మండల శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలకు పరిశీలకులుగా రాష్ట్ర కౌన్సిలర్ ఎం సదానందం ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి ఏబూషి శ్రీనివాస్ లు వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా ఆవాల నరహరి పాల్గొన్నారు. మండల శాఖ అధ్యక్షులుగా బి వేణుమాధవ్ ఉపాధ్యక్షులుగా జె. వేణుగోపాల్ , ఎస్. రాగిణి, వి. రాజేందర్, కే. ప్రకాష్ ప్రధాన కార్యదర్శిగా కే సంపత్ కార్యదర్శులుగా టి. హరీష్ కుమార్, ఎల్. సంపత్, డి. రవి, ఎన్. అశోక్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఆవాల నరహరి, ఎం. సదానందం, పి. రాజయ్య, ఎం. శ్రీనివాస్, పి. మనోజ, పి. రాజు, బి. వెంకటేశ్వర్లు ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా బి. దేవేందర్ సభ్యులుగా బి. సమ్మయ్య, కే. పద్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ రిటైర్మెంట్ అయినా ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే ఇవ్వకపోవడం డిఏ బకాయిలు కూడా 30 విడుదలలో ఇవ్వడం అమానుషమైన చర్య అని వెంటనే పెన్షనర్స్‌కి రావాల్సిన బెనిఫిట్స్ అన్నీ వెంటనే ఇవ్వాలని అలాగే ఉద్యోగులకు రావాల్సిన పీఆర్సీ ప్రకటించి పెండింగ్లో ఉన్న డీఏలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సంఘం అభివృద్ధి కొరకు కృషి చేస్తామని మా ఎన్నికలకు సహకరించిన సహచర ఉపాధ్యాయులకు వారు సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



## సిటీ టాలెంట్ స్కూల్‌లో
## సంక్రాంతి ముగ్గుల పోటీలు

**సూర్యాపేట ప్రతినిధి జనవరి 24 (నినాదం)**

సూర్యాపేట పట్టణంలోని సిటీ టాలెంట్ స్కూల్ లో శనివారం ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిటీ విద్యా సంస్థల చైర్మన్ ఆర్. ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందజేయాలని తెలిపారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సిటీ విద్యాసంస్థలలో పండగ వాతావరణం నెలకొల్పేల గంగిరెద్దుల విన్యాసాలు పండగ విశిష్టత తెలియజేసేలా కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మురళి ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్‌దే

**రాయితీ పథకాలను ఎత్తేసిన ఘనత బీఆర్ఎస్‌దే**

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, జనవరి 24 (నినాదం)**

కాంగ్రెస్ పార్టీ ఆది నుంచి రైతుల పక్షపాతిగానే పనిచేస్తుందని, రాయితీ పథకాలను ఎత్తేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీ దేనిని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ, రాయితీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ, రాయితీపై విత్తనాల పంపిణీ, ఎరువుల పంపిణీ, డ్రిప్పు పైపుల పంపిణీ, స్పింకులర్ల పంపిణీ, ట్రాక్టర్ల పంపిణీ, కల్టివేటర్లు, రోటవేటర్లు మందుల పిచికారి యంత్రాలు లాంటి అనేక ఉపకరణాలను రాయితీపై అందిస్తుందని, వీటి ద్వారా రైతులకు దాదాపు రూ.20వేల నుంచి 50 వేల రూపాయలు వరకు లబ్ది చేకూరుతుందని ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం వనపర్తి మండల రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతులకు రాయితీపై వ్యవసాయ ఉపకారణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలకులు రైతుల పేరున అనేక మోసాలు చేశారని, అందుకు నిలువెత్తు సాక్ష్యమే ఈ రాయితీ వ్యవసాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం అని ఎమ్మెల్యే చెప్పారు.కేవలం రైతుబంధు పేరుతో రైతులకు లక్షల రూపాయలు ఆదా అయ్యే ఇలాంటి వ్యవసాయ ఉపకరణాలపై రాయితీలను ఎత్తేసి కేవలం రైతుబంధు పేరుతో ఆడంబరాలు, ప్రచారాలు చేశారే తప్ప వారు రైతులకు చేసింది ఏమీ లేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటినుంచి అన్నదాతల ఉపయోగార్థం కట్టిన ఎన్నో ప్రాజెక్టుల నుంచే నేటికి రైతులకు సాగునీరు అందుతుందని, కేవలం కాలువలకు బొక్కలు పెట్టి మేము సాగునీరు తీసుకొచ్చామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు.గతంలో నిర్మించిన ప్రాజెక్టులకు బొక్కలు పెట్టి నీళ్లు తెచ్చామని పూలు చల్లిన నాయకులు రైతుల గురించి మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. రైతులకు రుణమాఫీ విషయంలో పదేళ్ల కాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేయని వ్యక్తులు నేడు రుణమాఫీ గురించి అనవసరమైన మాటలు మాట్లాడడం విడ్డూరమన్నారు. రైతుల సౌకర్యార్థం వేలాడుతున్న విద్యుత్ తీగలు, స్తంభాలను, నియంత్రికులకు ఇటీవల రూ.50 కోట్ల రూపాయలు మంజూరు చేయించి సరి చేయించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణకు, రద్దుకు తేడా తెలియని కొందరు నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, ఒక్కో జిల్లా పరిధిలో మూడు నాలుగు నియోజకవర్గాలు కలిసి ఉండే పరిపాలన విధానానికి ఇబ్బందిగా ఉండడంతో అలాంటి జిల్లాలను పునర్వ్యవస్థీకరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, అవగాహన లేని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారిని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. వనపర్తి వేరుశనగ పంటకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉందని, ఇందుకు సంబంధించి వేరుశనగ పరిశోధన కేంద్రాన్ని గతంలో పెద్దమందడి మండలం వీరాయపల్లి గ్రామంలో నిర్మించ తలపెట్టామని, వీటి పనులు కూడా అతి త్వరలోనే వేగవంతం చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.వేరుశెనగ పరిశోధన కేంద్రానికి సంబంధించిన పనులు నేను చేస్తే కొందరు సన్నాసులు వాటిపై కూడా బిల్లులు చేసుకుని తిన్నారని ఆయన ఎద్దేవ చేశారు.వేరుశనగ పంట కాపాడుకునేందుకు రైతులు రాత్రింబవళ్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇట్టి విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పంట పొలాలకు 50 శాతం రాయితీతో కంచ నిర్మాణం చేయించేందుకు తాను బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు బి.శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, ఖిల్లా ఘణపురం సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ శారద, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు






## మహాదేవపూర్ పోలీసుల ఆధ్వర్యంలో సైన్ బోర్డులు

**మహాదేవపూర్ జనవరి 24, (నినాదం):**

మేడారం జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం స్వాగతం పలుకుతూ రహదారి వివరాలు తెలుపుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు సైన్ బోర్డ్ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. జాతరకు వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా ముందస్తుగా భక్తుల వాహనాల సౌకర్యార్థం దారి తెలుపుట గురించి ఫ్లెక్సీలను ఏర్పాటు చేసినట్లు ఎస్సై వివరించారు.

## మళ్లీ బీభత్సం చేసిన గొలుసు దొంగలు

**మహిళ మెడలోని బంగారం ఎత్తుకెళ్లిన దుండగులు**

**మెట్‌పల్లి, జనవరి 24 (నినాదం):**

మెట్‌పల్లి పట్టణంలో గొలుసు దొంగలు మరోసారి తెగబడ్డారు. 13వ వార్డుకు చెందిన కోట లక్ష్మి ఇంటి పనిలో ఉండగా, ద్విచక్ర వాహనంపై వచ్చిన గుర్తుతెలియని దుండగులు ఆమెపై దాడి చేసి మెడలోని మూడు తులాల బంగారు గొలుసును లాక్కొని పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ నెల 20న పట్టణంలో తల్లి–కొడుకుపై దాడి చేసి వృద్ధ మహిళ మెడలోని బంగారు గొలుసును దొంగిలించిన ఘటన మరవకముందే మరో సంఘటన చోటుచేసుకోవడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పట్టణంలో వరుసగా జరుగుతున్న గొలుసు స్నాచింగ్ ఘటనలపై పోలీసులు నిఘా పెంచారు.

## ఆకట్టుకున్న పారామిత పాఠశాల టెడ్ ఎడ్ టాక్స్

**కరీంనగర్, జనవరి 24(నినాదం)**

కరీంనగర్ లోని కలెక్టరేట్ ఆడిటోరియంలో 24 జనవరి టెడ్ ఎడ్ టాక్స్ నిర్వహించడం జరిగింది. 2024 సంవత్సరంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలాసత్పతి పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ ప్రసాద్ రావు మధ్యన ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంలో భాగంగా ఎంవొయు. లో సంతకం చేయడం జరిగింది. ఈ యొక్క ఎంఒయు. ప్రకారంగా పారామిత విద్యాసంస్థలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ఈ అంతర్జాతీయ వేదికపై మాట్లాడడానికి సంబంధించిన శిక్షణను ఇవ్వడానికి నిర్ణయించడం జరిగింది.ఈ ఎంఓయు ప్రకారంగా ఇప్పటివరకు 14 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు టెడ్ జాతీయ వేదికపై మాట్లాడారు.. వారి యొక్క టెడ్ టాక్స్ అమెరికా యొక్క టెడ్ ప్రధాన కార్యాలయం చే ఆమోదింపబడి ప్రపంచవ్యాప్తంగా ప్రచురింపబడ్డాయి. శనివారం జరిగిన టెడ్ ఎడ్ టాక్ కార్య క్రమంలో 8 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఇద్దరు పారామిత పాఠశాల విద్యార్థులు ఈ అంతర్జాతీయ వేదిక పై పాట్లాడారు.జిల్లా యంత్రాంగం పారమిత




పాఠశాల మధ్యన జరిగిన ఒప్పందం ప్రకారం మూడు సంవత్సరాలలో 20 మంది ప్రభుత్వ విద్యార్థులచే అంతర్జాతీయ వేదిక పై మట్లాడించాలి కాని ఒకటిన్నర సంవత్సరంలో 22 మందితో ఈ రోజు ఒప్పందం పూర్తి కావించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ యొక్క అంతర్జాతీయ వేదికపై ఆంగ్ల భాషలో అనర్గళంగా మాట్లాడి విలక్షణమైన టాక్స్ తో ఆకట్టుకోవడం ప్రతి ఒక్కరిని ఆశ్చర్యపరిచింది. ఈ ఎంవొయులో పారమిత విద్యార్థులు, ప్రభుత్వ విద్యార్థులు కలెక్టరేట్ ఆడిటోరియంలో పలు ఆసక్తికరమైన అంశాలపై అద్భుతంగా టాక్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పారమిత విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు మాట్లాడుతూ పారమిత టెడ్ క్లబ్ నుండి ఇప్పటివరకు 150 కి పైగా విద్యార్థులు మాట్లాడి ప్రపంచ దేశాలలో ఒక అత్యుత్తమమైన టెడ్ క్లబ్ గా నిలిచిందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ , కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ కరీంనగర్ ప్రభుత్వ యంత్రాంగం ముఖ్య ఆహ్వానితులుగా ఉన్నారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పారమిత పాఠశాలల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు, కోఆర్డినేటర్లు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, పారమిత పాఠశాలల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుకలు ప్రారంభించిన
## ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**కరీంనగర్, జనవరి 24(నినాదం)**

నగరం లోని సిద్ధార్థ విద్యాసంస్థల 30 సంవత్సరాల వార్షికోత్సవ వేడుకలు సంస్కృతి–2026 పేరుతో రెండు రోజుల పాటు, అంగరంగ వైభవంగా అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి , కరీంనగర్ నియోజకవర్గ ఎమ్,ఎల్.ఎ. గంగుల కమలాకర్, పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి , డైరెక్టర్ దాసరి స్వప్న శ్రీపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ఆరంభించారు. ఈ సందర్భంగా ఏంఎల్ఏ గంగుల కమలాకర్ మాట్లాడుతూ, పిల్లలు చిన్నతనం నుండే చదువుతో పాటు సంస్కారం నేర్చుకోవాలని అన్నారు., పిల్లలని మంచిమార్గంలో రాణించడానికై తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమైనదని తల్లిదండ్రులనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. 30 సంవత్సరాల వార్షికోత్సవం



సందర్భంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనము నిర్వహించడం జరిగినది. విద్యార్థుల పేరెంట్ గేమ్ గాల –2025 క్రీడలలో గెలుపొందిన తల్లిదండ్రులకు బహుమతి ప్రధానం జరిగింది. ఈ వేడుకలలో ముఖ్య అధిథులుగా విచ్చేసిన , కరీంనగర్ నియోజకవర్గ ఎమ్,ఎల్.ఎ. గంగుల కమలాకర్,పాటు, పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి , డైరెక్టర్ దాసరి స్వప్న శ్రీపాల్ రెడ్డి , ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## యుఐడిఎఫ్ నిధులతో రూ.18.70 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ**

**మెట్‌పల్లి, జనవరి 24 (నినాదం):**

మెట్‌పల్లి పట్టణంలో యుఐడిఎఫ్ నిధుల నుంచి రూ.18.70 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం శంకుస్థాపన చేశారు.మెట్‌పల్లి పురపాలక సంఘం పరిధిలోని వెల్లుల్లా రోడ్ 8వ వార్డు, అంబేద్కర్ విగ్రహం–గంగపుత్ర సంఘం, గోల్ హనుమాన్, సివిల్ హాస్పిటల్, ఆర్‌డీఓ కార్యాలయం–మెయిన్ రోడ్ వద్ద చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు నిర్వహించారు. అనంతరం ఎస్‌ఆర్‌ఎస్ పి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణంలోని మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను మంత్రి పంపిణీ చేశారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్, ఆర్‌డీఓ ఎం. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ టీ. మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కెల్విన్ ఆసుపత్రిలో అరుదైన మెడ నరాల సర్జరీ విజయవంతం

- తొలిసారిగా అత్యంత క్లిష్టమైన బ్రేకియల్ ప్లెక్సస్ ప్లాస్టిక్ సర్జరీ
- 8 గంటల పాటు శ్రమించి సూక్ష్మ శస్త్రచికిత్స చేసిన నిపుణుల బృందం
- నిమ్స్ వంటి సంస్థలకే పరిమితమైన చికిత్స ఇప్పుడు స్థానికంగానే లభ్యం
- డా. సురేష్ కుమార్ చింత చైర్మెన్, కెల్విన్ హాస్పిటల్, కరీంనగర్



**కరీంనగర్, జనవరి 24(నినాదం)**

కరీంనగర్ జిల్లా వైద్య రంగంలో ఒక అరుదైన మైలురాయి నమోదైంది. నగరంలోని కెల్విన్ ఆసుపత్రి వైద్యులు అత్యంత క్లిష్టమైన, అరుదైన మెడ నరాల (బ్రేకియల్ ప్లెక్సస్) ప్లాస్టిక్ సర్జరీని విజయవంతంగా నిర్వహించి, ఒక సామాన్య వ్యక్తికి పునర్జన్మ ప్రసాదించారు. రాజధానిలోని కార్పొరేట్ ఆసుపత్రులకు మాత్రమే పరిమితమైన ఈ అత్యాధునిక చికిత్సను స్థానికంగా అందుబాటులోకి తెచ్చి కరీంనగర్ వైద్యులు తమ ప్రతిభను చాటారు.

**నర్సింహులుకు పునర్జన్మ..**

రాజన్న సిరిసిల్ల జిల్లా బొప్పాపూర్ గ్రామానికి చెందిన నర్సింహులు గతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో మెడ నుంచి చేతికి వెళ్లే ప్రధాన నరాలు తెగిపోవడంతో, ఆయన కుడి చేయి పూర్తిగా స్పర్శ కోల్పోయి నిర్జీవంగా మారింది. సాధారణంగా ఇటువంటి సంక్లిష్ట సమస్యలకు చికిత్స పొందాలంటే హైదరాబాద్ లోని నిమ్స్ వంటి అగ్రశ్రేణి సంస్థలపైనే ఆధారపడాల్సి వచ్చేది. కానీ, బాధితుడి ఆర్థిక స్థితిగతులు, అవసరాన్ని గుర్తించిన కెల్విన్ ఆసుపత్రి వైద్యులు ఈ సవాలును స్వీకరించారు.

**ఎనిమిది గంటల సుదీర్ఘ పోరాటం**

ప్రముఖ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ అశోక్ రెడ్డి సారథ్యంలో డాక్టర్ రామ్ ప్రభు, డాక్టర్ సురేష్ కుమార్ చింత, డాక్టర్ త్రివిక్రమ్ బందం సుమారు ఎనిమిది గంటల పాటు నిరంతరాయంగా శ్రమించి ఈమైక్రో సర్జరీని పూర్తి చేశారు. దెబ్బతిన్న నరాలను సూక్ష్మ పద్ధతిలో పునర్నిర్మించడం ద్వారా, చేయి మళ్లీ సాధారణ స్థితికి వచ్చేలా చేశారు. ప్రస్తుతం రోగి కోలుకుంటున్నారని, ఫిజియోథెరపీ ద్వారా త్వరలోనే పూర్తి స్థాయిలో చేతిని ఉపయోగించగలుగుతారని వైద్యులు ధీమా వ్యక్తం చేశారు.ఖరీదైన, సంక్లిష్టమైన ఈ శస్త్రచికిత్సను అతి తక్కువ ఖర్చుతో జిల్లా కేంద్రంలోనే అందుబాటులోకి తీసుకురావడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండానే మాకు మెరుగైన వైద్యం అందించారు. అని రోగి కుటుంబ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు. ఈ ఘనతతో కరీంనగర్ జిల్లా వైద్య రంగం మరో మెట్టు ఎక్కినట్లయింది. ఈ విజయం భవిష్యత్తులో మరిన్ని సూపర్ స్పెషాలిటీ సేవలు జిల్లా కేంద్రంలోనే అందుబాటులోకి వచ్చేందుకు మార్గం సుగమమైంది.

**వైద్య రంగంలో ఇది ఒక కీలకమైన ముందడుగు**

**డా. సురేష్ కుమార్ చింత చైర్మెన్, కెల్విన్ హాస్పిటల్, కరీంనగర్**

కరీంనగర్ జిల్లాలోనే కాకుండా ఉత్తర తెలంగాణ వైద్య రంగంలో ఇది ఒక కీలకమైన ముందడుగు. ఇప్పటివరకు హైదరాబాద్లోని నిమ్స్ వంటి సంస్థలకే పరిమితమైన బ్రేకియల్ ప్లెక్సస్ వంటి అత్యంత క్లిష్టమైన మెడ నరముల శస్త్ర చికిత్సను మా కెల్విన్ హాస్పిటల్లో విజయవంతంగా నిర్వహించడం గర్వకారణం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అనుభవజ్ఞులైన వైద్య బందం, రోగి కేంద్రిత సేవలే మా విజయానికి మూలం. సామాన్య ప్రజలకు భారంగా మారకుండా, తక్కువ వ్యయంతో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను జిల్లా కేంద్రంలోనే అందించడమే మా లక్ష్యం. భవిష్యత్తులో కూడా ఇలాంటి అరుదైన, క్లిష్టమైన శస్త్ర చికిత్సలను కరీంనగర్లోనే అందుబాటులోకి తీసుకొచ్చి, ప్రజలు మెరుగైన వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా చేస్తాం అన్నారు.

ఆదివారం 25 జనవరి 2026

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని**

**ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**

**ఆయుష్మాన్ భారత్ సేవల అమలుపై కలెక్టర్ ఆరా**





**కల్వకుర్తి, జనవరి 24 (నినాదం) :** ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు. శనివారం కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వైద్య సేవల నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓపీ నమోదు విభాగం, ల్యాబొరేటరీ, ఇన్?పేషెంట్ వార్డు సహా ఇతర విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలు, రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని ఆదేశించారు. అలాగే ఆయుష్మాన్ భారత్ పథకం కింద అందిస్తున్న వైద్య సేవల అమలు తీరుపై ఆరా తీశారు. రోగులకు వైద్యం సక్రమంగా అందుతున్నదీ, అవసరమైన సదుపాయాలు ఉన్నాయా అనే విషయాలను వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన నూతనంగా నిర్మిస్తున్న భవనాలను కలెక్టర్ పరిశీలించి వెంటనే పూర్తి చేసి ఆసుపత్రిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ డీఎంహెచ్వోను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాడని ప్రభుత్వాసుపత్రి వైద్యుల ప్రథమ కర్తవ్యం అని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ డిఎంహెచ్ఓ డాక్టర్ రవి కుమార్, వెల్దండ తహసిల్దార్ కార్తీక్ కుమార్ ఇతర వైద్యులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అమ్మవారి ఒడిలో అక్షరాభ్యాసం

**విద్యకు తొలి అడుగు... దైవసన్నిధిలోనే**

**బాసర అమ్మవారి ఆశీర్వాదాలతో చిన్నారుల భవిష్యత్తుకు శ్రీకారం**

**విద్యాబుద్ధుల అనుగ్రహంతో జ్ఞానయజ్ఞం**

**ప్రత్యేక పూజల నడుమ ఘనంగా అక్షరాభ్యాసం**

**ముఖ్య అతిథిగా భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్**



**మహేశ్వరం, జనవరి 24 ( నినాదం) :** తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే అక్షరాభ్యాసం కార్యక్రమం విద్యాబుద్ధుల అధిష్ఠాన దేవతగా విఖ్యాతిగాంచిన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆశీర్వాదాలతో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఒడిలో చిన్నారులు విద్యాభ్యాసానికి తొలి అడుగు వేయడం కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా.. వేదమంత్రోచ్చారణలు, ప్రత్యేక పూజల మధ్య పూజారులు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. పసుపు పలకపై తొలి అక్షరం రాయిస్తూ... అమ్మవారి ముందు పుస్తకాన్ని తాకించిన దృశ్యాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పరిపుష్టం చేశాయి. తల్లిదండ్రుల ముఖాల్లో ఆనందం, ఆశలు వెల్లివిరిశాయి. విద్యకు దైవదీక్ష... సంప్రదాయానికి సజీవ రూపం అక్షరాభ్యాసం అనేది కేవలం విద్యారంభమే కాకుండా... దైవదీక్షతో కూడిన జీవిత ప్రయాణానికి శ్రీకారమని పెద్దలు పేర్కొన్నారు. ఆధునిక విద్యతో పాటు ఆధ్యాత్మిక విలువలు కలిసినప్పుడే మంచి పౌరులు, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులు తయారవుతారని వారు అభిప్రాయపడ్డారు. ముఖ్య అతిథి దూదుచౌహాన్ ప్రసంగం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్ మాట్లాడుతూ... "బాసర అమ్మవారి ఆశీర్వాదాలతో ప్రారంభమైన విద్యాభ్యాసం పిల్లలను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తుంది. విద్యే నిజమైన ఆభరణం, జ్ఞానమే జీవితానికి మార్గదర్శకం. ప్రతి తల్లిదండ్రుడు ఈ సంప్రదాయాన్ని కొనసాగించాలి" అని పిలుపునిచ్చారు. తల్లిదండ్రుల ఆనందం... చిన్నారుల చిరునవ్వులు చిన్నారుల చిరునవ్వులు, తల్లిదండ్రుల తృప్తి కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. అమ్మవారి సన్నిధిలో విద్యారంభం చేయించినందుకు భక్తులు కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు. విద్యే నిజమైన సంపద విద్యే మనిషికి నిజమైన సంపదని, అక్షరాభ్యాసంతో మొదలైన ఈ ప్రయాణం చిన్నారులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపించాలని వక్తలు ఆకాంక్షించారు. భవిష్యత్ తరాలకు సంస్కృతి, సంప్రదాయాలను అందించాల్సిన బాధ్యత ప్రతి కుటుంబంపై ఉందని పేర్కొన్నారు. ఆలయం మొత్తం ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరియగా... బాసర అమ్మవారి కృపతో చిన్నారుల విద్యాజీవితం విజయవంతం కావాలని భక్తులు హృదయపూర్వకంగా పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ బుజ్జి భాయి దూదు చౌహాన్, అదిరా చౌహాన్, బిందు పృధ్విరాజ్ చౌహాన్, భగవాన్ చౌహాన్, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ పద్మ తారా సింగ్, నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారం కోసం బీసీ సంఘాలాన్ని ఒకే గొడుగు క్రిందకు రావాలి





**వికారాబాద్, జనవరి 24(నినాదం):** రాజ్యాధికారం కోసం బీ సీ సంఘాలాన్ని ఒకే గొడుగు క్రిందకు రావాలని బీ సీల ఆరాధ్యుడు రాజసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనచారీ, శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ లు ముక్త కంఠంతో పిలుపునిచ్చారు. శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో బి సీ జె ఏ సీ ఆధ్వర్యంలో ఇటీవల కొలువు దీరిన నూతన బి సీ సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి వారిని పూలమాలలతో, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాదిగా వివక్షకు అధికార దీపిడికి, అణిచివేతకు గురువుతున్న బీసీ సామాజిక వర్గం నేడు జూల దులపాల్సిన సమయం ఆసన్న మైయిందని అందుకు ప్రతి బీసీ నడుం భిగించి బరిలో నిలబడి కలబడి రాజ్యాధికారం సాధించాలని వారు అన్నారు. జరిగిన నష్టం జరిగిందని ఇకనుండైనా మేలుకోవాలని అన్నారు. ఇకనుండి ఎన్నిక ఏదైనా బీసీ ఓటు ఒక్కటి కూడా పక్కదారి పట్టకుండా బరిలో నిలిచి బీ సీ అభ్యర్థులకు మాత్రమే పడే విధంగా ప్రజలు చైతన్యం కావాలని పిలుపునిచ్చారు. పట్టు మని పదిశాతం లేని వారి వద్ద సృష్టించిన సంపద మొత్తం వారి చేతుల్లోకి వెళుతుందని, సంపద అధికారం రెండు కొందరికే పరిమితమై నేడు అధిక సంఖ్యా ఖ్యాకులైన బీసీ లపై పెత్తనం చెలియిస్తున్న తీరుకు చెల్లుచిటి పాడాలని అన్నారు. మనమెంతో మనకు అంతా నినాదంతో ముందుకు సాగాలని 42 శాతం రిజర్వేషన్ సాధించి తీరాలని అందుకోసం నాయకుడే బీసీ సమూహాలను ఆశ్రయించి దండుకాట్టాలని వారు సూచించారు. అన్ని విదాలుగా బలపడిన కొన్ని సామాజిక వర్గాలు ఎన్నికలను ఖరీదైనవి మార్చారని సామాన్యులు ఎన్నికల్లో పోటీ చేయలేని స్థితిని కల్పించి అధికారాన్ని ఛేజిక్కించుకుని మరింత సంపన్నులుగా మారి బలహీనులను శాసిస్తున్నారని వారు అన్నారు. ఇకనుండి ఈ ఆటలు సాగకూడదంటే బీసీ లందరు ఐక్యం కావాలని కోరారు. విభజించు పాలించు అన్న విధాన్ని దెబ్బ తీయాలంటే ప్రతి బీసీ సింహాలై గర్జించాలని అన్నారు. గతంలో నవాబుల పాలనలలో పటేల్, పటవారీ వ్యవస్థలో నేటి భూస్వాములు ఇష్టరాజ్యాంగ భూములను వారి పేర్లపై వ్రాసుకుని నేడు హాయిగా అనుభవిస్తూ మెజారిటీ ప్రజలను గుప్పెట్లో పెట్టుకుని నేటి సంపదను కొల్లగొడుతున్నారని అన్నారు. దీంతో బీసీ ప్రజలు ద్వితీయ శ్రేణి ప్రజలుగానే ఉండి పోయారాని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా బీసీ లు ఐక్యమై రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని కోరారు. ఇటీవల సర్పంచ్ లుగా ఎన్నికైన బీసీ సర్పంచ్ లు సమర్థవంతమైన పాలనను అందించాలని సూచించారు. నాటి పోరాట ఫలితమే నేడు బీసీ సామాజిక వర్గంలో కొంత ఆర్థిక, సమాజిక, విద్యా రంగాల్లో మార్పు జరిగిందని అందుకు ఆర్ కృష్ణయ్య కృషిని జాతి మరువబోదని కితాబునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బి జ్ఞానేశ్వర్, జే ఏ సీ కన్వీనర్ జి లక్ష్మణ్, కో కన్వీనర్ యాదగిరియాదవ్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, బి సీ కమిషన్ సభ్యుడు శుభప్రద పటేల్, బీ సి ఐక్య వేదిక తాండూర్ అధ్యక్షుడు రాజ్ కుమార్, మాజీ ఎం పి పి నర్సింలు, ఆయా బీసీ సంఘాల నాయకులు ఉమా శేఖర్, శ్రీనివాస్ గౌడ్, కొంపల్లి శ్రీనివాస్ గౌడ్, పాండు గౌడ్, శివరాజ్, గోపాల్, వడ్ల నంద తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో.. మౌలిక సదుపాయాలు ఏర్పాటు అభినందనీయం

**ఎంఈఓ పురన్ దాస్**

**రావులపల్లి యుపిఎస్ పాఠశాలలో విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణి**



**చేవెళ్ల, జనవరి 24( నినాదం):** ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం అభినందనీయమని ఎంఈఓ పురన్ దాస్ అన్నారు. శనివారం చేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల (ఎంపియుపిఎస్) విద్యార్థులకు గ్రామ సర్పంచ్ గూడూరు రామచంద్రయ్య గౌడ్ ప్రత్యేక చొరవతో , గోటూరి విజయకుమార్ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ పురన్ దాస్ స్థానిక నాయకులతో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు స్పోర్ట్స్ వస్తువులను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు.. ప్రభుత్వ పాఠశాలల మౌలిక సదుపాయాల కల్పనకు, విద్యాభివృద్ధికి దాతలు అందించే సాయం అత్యంత ప్రశంసనీయం. కార్పొరేట్ తరహాలో పాఠశాలలను తీర్చిదిద్దేందుకు, పేద విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి దాతల సహకారం కీలక పాత్ర పోషిస్తోంది, ఇది సమాజంలో బాధ్యతాయుతమైన మార్పునకు సంకేతం. అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పించడానికి ముందుకు వచ్చిన దాతలకు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఆశీర్వాదం ఉపాధ్యాయులు లక్ష్మణ్ సార్ పాల్గొన్నారు. వీరితో పాటు అంగన్వాడీ ఉపాధ్యాయిని శ్రీమతి కమల ఉప సర్పంచ్ అనూష అంజన్ కుమార్ గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్లు, మల్లీశ్వరి హనుమంత్ ,జ్యోతి వెంకటేష్ ,గోపాల్,పీ ఏ సి ఎస్ మాజీ డైరెక్టర్ కేసారం నరేందర్ మాజీ ఉప సర్పంచ్ నాగిరెడ్డి మాజీ వార్డు మెంబర్ హనుమంత్ రెడ్డి ,గజ్జెల యాదయ్య,అశోక్, బుద్దనోల నీరజ కుమార్ గ్రామ పంచాయతీ కార్యదర్శి లింగమ్ యువకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ లోనే డ్రైవర్స్ డే ప్రారంభం



**చింతపల్లి, జనవరి 24 ( నినాదం) :** డ్రైవర్ల యొక్క ప్రాముఖ్యతను, నైపుణ్యాన్ని, సమర్థతను గుర్తించి ఆర్టీసీలో మాత్రమే డ్రైవర్స్ డే వేడుకలను ప్రారంభించినట్లు రీజినల్ మేనేజర్ కె.జాన్ రెడ్డి అన్నారు. డ్రైవర్స్ డే సందర్భంగా దేవరకొండ పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ డిపోను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ విజయకు మారి , అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, డిపో సిబ్బంది, ఉద్యోగులు రీజినల్ మేనేజర్ జాన్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. డిపో మేనేజర్ విజయ కుమారి రీజనల్ మేనేజర్ జాన్ రెడ్డికి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేశారు. అనంతరం జాన్ రెడ్డి డ్రైవర్స్ డే ని పురస్కరించుకొని డ్రైవర్లకు గులాబీ పూలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డిపో ఆవరణలో మొక్కలు నాటారు. డ్రైవర్ల శ్రమ, సేవలను సంస్థ ఎల్లప్పుడూ గుర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ వెలుగు కృష్ణయ్య, వెల్ఫేర్ బోర్డు సభ్యులు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

**మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**17 వార్డు అభ్యర్థిగా జర్నలిస్టు కడమంచి ఆనంద్**

**సబితా ఇంద్ర రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిక**





**చేవెళ్ల జనవరి 24 (నినాదం):** మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్కరు ఐక్యమత్యంగా కృషి చేయాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ కడమంచి ఆనంద్ శుక్రవారం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్వగృహంలో అనుచరులతో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.. అనంతరం చేవెళ్ల మున్సిపల్ 17 వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా సీనియర్ జర్నలిస్టు కడమంచి ఆనంద్ బరిలో ఉన్నట్లు తెలిపారు.. అనంతరం సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంగా కష్టపడి కృషి చేయాలని, అన్నారు. మొన్న జరిగిన సర్పంచ్? ఎన్నికల్లో ఎక్కువ శాతం బీఆర్?ఎస్? అభ్యర్థులే సర్పంచులుగా గెలుపొందారని దానిని స్ఫూర్తిగా తీసుకొని మున్సిపాలిటీల్లోని అన్ని వార్డులో బీఆర్?ఎస్? అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరా రు. పార్టీ కోసం పనిచేసే వారికి భవిష్యత్‌లో మంచి ప్రయార్టీ ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

**బిఆర్ఎస్ లో చేరిన ఊరెళ్ళ కాంగ్రెస్ నాయకులు..**

మున్సిపల్ వార్డు 1 వ వార్డు వాడుకు చెందిన మొండి వాగు గ్రామ కాంగ్రెస్ పార్టీ కీలక నేతలు దూత మల్లేష్ ఊరేళ్ల గ్రామానికి చెందిన బిజెపి పార్టీ బండ్ల శ్రీనివాస్ తన అనుచరులతో దాదాపు 100 మందితో కలిసి పార్టీలో చేరారు...

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేశమొల్ల ఆంజనేయులు పట్లోళ్ల కృష్ణారెడ్డి మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ తనయుడు కార్తీక్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి, తలారి యాదయ్య, దండు సత్యం, బేగర్ నరసింహులు చాకలి కృష్ణ ఊరడి రాంప్రసాద్ మాధవరెడ్డి చందు సునుగంటి విఠలయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంఖల్‌లో విషాద ఛాయలు

**శాంతమ్మ కుటుంబానికి సబితమ్మ ఓదార్పు**

**ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిన శాంతమ్మ**

**తీరని లోటు... తడిసిన కన్నులు**



**మహేశ్వరం, జనవరి 24 (నినాదం) :** మహేశ్వరం నియోజకవర్గం 67వ డివిజన్ మంఖల్ గ్రామ పంచాయతీ పరిధిలోని మాజీ వార్డ్ మెంబర్ "కీర్తిశేషులు" కడ్తాల శాంతమ్మ గారి అకాల మరణం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. శాంతమ్మ గారి మరణ వార్త తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు, ప్రస్తుత మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి మంఖల్ గ్రామానికి చేరుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శాంతమ్మ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన సబితమ్మ... వారి కుమారులు కడ్తాల కుమార్ సాగర్, బాలరాజ్, లక్ష్మీనారాయణలతో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రజాసేవనే లక్ష్యంగా పనిచేసిన నాయకురాలిగా శాంతమ్మ గారు గ్రామ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఈ సందర్భంగా సబితమ్మ పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి శాంతమ్మ సేవలు చిరస్మరణీయం వార్డు మెంబర్?గా శాంతమ్మ గారు ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పని చేశారని, పేదల పక్షాన నిలబడి రాజకీయాలకు అర్థం చెప్పిన నాయకురాలిగా ఆమె సేవలు చిరస్మరణీయమని నాయకులు గుర్తుచేశారు. ఆమె మరణం పార్టీకి మాత్రమే కాకుండా... మంఖల్ గ్రామానికి తీరని లోటని వాపోయారు. బిఆర్ఎస్ శ్రేణుల సంఘీభావం ఈ పరామర్శ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ ప్రెసిడెంట్ లక్ష్మయ్య, యూత్ ప్రెసిడెంట్ సామెల్ రాజ్, కౌన్సిలర్ రవి నాయక్, రాజిరెడ్డి ప్రవీణ్, అన్వేష్తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామమంతా శోకసంద్రంగా మారగా... శాంతమ్మ గారి సేవలను తలుచుకుంటూ గ్రామస్తులు కన్నీటిపర్యంతమయ్యారు. ఆమె కుటుంబానికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని బిఆర్ఎస్ నేతలు భరోసా ఇచ్చారు.

# ప్రాణ రక్షణకు రహదారి భద్రతే శ్రీరామరక్ష

**కొమురం భీమ్ జిల్లా ఎస్పీ నితికా పంత్**






**కాగజ్‌నగర్, జనవరి 24(నినాదం) :** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ కార్యక్రమం శనివారం కాగజ్?నగర్ పట్టణంలోని పేపర్ మిల్లు ప్రాంగణంలో ఘనంగా జరిగింది. కాగజ్?నగర్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన సదస్సుకు జిల్లా ఎస్పీ నితికా పంత్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా పేపర్ మిల్లు కార్మికులను ఉద్దేశించి ఎస్పీ నితికా పంత్ మాట్లాడుతూ, దేశంలో రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్న ప్రాణనష్టంపై ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది దేశవ్యాప్తంగా 1,07,000 మంది, కేవలం తెలంగాణలోనే సుమారు 8,000 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలి. మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం మైనర్ డ్రైవింగ్ వల్లనే అత్యధిక ప్రమాదాలు జరుగుతున్నాయి. అన్నారు సోషల్ మీడియాలో రీల్స్ కోసం బైకులపై సాహస కృత్యాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాంటి దృశ్యాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రస్తుతం రోడ్డు భద్రతా చట్టాలు మరింత కఠినతరంగా ఉన్నాయని, నిబంధనలు అతిక్రమించి జీవితాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని హితవు పలికారు.

**భద్రతతోనే భరోసా సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల** మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత భద్రతా నియమాలను పాటించడం ద్వారానే ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. ముఖ్యంగా కార్మికులు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ఓవర్ లోడ్ వాహనాలపై ప్రయాణించవద్దని సూచించారు ఈ కార్యక్రమంలో కాగజ్?నగర్ డిఎస్పీ వాహిదుద్దీన్, ఎస్ పి ఎం ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ అమరేంద్ర కుమార్, జి.ఎం గిరి, ఎం.ఆర్.ఓ మధుకర్, ఎ.ఏం.వి.ఐ చంద్రశేఖర్, పురపాలక కమిషనర్ తిరుపతి, సీఐలు ప్రేమ్ కుమార్, కుమారస్వామి, ఎస్ఐ సుధాకర్ ఫ్యాక్టరీ కార్మికులు పాల్గొన్నారు.

# నినాదం

ఆదివారం 25 జనవరి 2026

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం




## 'అరైవ్ అలైవ్' లక్ష్యంగా పోలీసుల అవగాహన

**రాచులూరులో రోడ్డు భద్రతపై ప్రజలకు స్పష్టమైన హెచ్చరికలు**

**మహేశ్వరం, జనవరి 24 (నినాదం) :** మహేశ్వరం నియోజక వర్గం కందుకూరు రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా చేపట్టిన ౹ూతీతీఱఙవ ౹ూశ్రీఱఙవ ఝుఎఝుఖుఅస్త్రఅ--2026లో భాగంగా కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రాచులూరు గ్రామంలో విస్తృత స్థాయిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కందుకూరు పీఎస్ ఇన్స్పెక్టర్ సీతారాం నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సీతారాం మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, వాటికి చట్టపరంగా విధించే కఠిన శిక్షలపై ప్రజలకు వివరించారు. మద్యం మత్తులో వాహనం నడిపితే భారీ జరిమానాలు, జైలు శిక్షతో పాటు సామాజిక సేవ విధించే అవకాశాలు ఉన్నాయని స్పష్టం చేశారు. హెల్మెట్, సీట్



బెల్ట్ ధరించడం ప్రాణరక్షణకు ఎంత కీలకమో వివరించిన ఆయన... రాంగ్ రూట్?లో వెళ్లడం, ట్రాఫిక్ సిగ్నల్ జంప్ చేయడం, అధిక వేగంతో వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్ వంటి చర్యలు తీవ్ర పరిణామాలకు దారి తీస్తాయని హెచ్చరించారు. ఇలాంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు, జైలు శిక్ష తప్పదన్నారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదానికి కారణమైతే, అది హత్యకు సమానంకాని కల్పబుల్ హోమిసైడ్ కేసుగా నమోదు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంతేకాకుండా, మద్యం సేవించి వాహనం నడిపిన వారు ప్రభుత్వ ఉద్యోగులైతే, కోర్టు శిక్ష పడిన సందర్భంలో విధుల నుంచి సస్పెండ్ చేయబడతారని తెలిపారు. అదేవిధంగా సురక్షితంగా రోడ్డు దాటడం, లేన్ క్రమశిక్షణ పాటించడం వంటి అంశాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు.
రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రాణాలను కాపాడుకోవచ్చని ఇన్స్పెక్టర్ సీతారాం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాచులూరు గ్రామ సర్పంచ్ తిరగమల్ల కృష్ణ, ఉపసర్పంచ్ తిక్కల కృష్ణతో పాటు గ్రామ యువకులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య లేకుండా చర్యలు..!



**పాలేరు జనవరి 24( నినాదం) :** ప్రజల దహం ని తీర్చేందుకు తాగునీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆచార్లగూడెం సర్పంచ్ కొలికపొంగు ఉప్పలమ్మ పేర్కొన్నారు. పంచాయతీ లో శనివారం తాగునీటి సరఫరా కు శాశ్వత పైపులైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.గ్రామంలో ప్రజలకు మంచినీటి సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తామని అన్నారు. ప్రతీ ఇంటికి తాగునీటి ని అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. అన్ని వీధులలో శుద్ధజలం ను అందించే పనులను శర వేగంగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి లో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని సూచించారు. సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు పాలకవర్గం చర్యలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తిరునామాన్ని అలంకరించుకుని భక్తులను అనుగ్రహిస్తున్న శ్రీలక్ష్మీ వెంకటేశ్వరుడు



**అల్వాల్, జనవరి 24 (నినాదం):** చెఱకు గడలకు తిరునామాలను, పాదాల చెంత తులసిపై మల్లె కనకంబరాలతో తిరునామాన్ని అలంకరించుకొని భక్తుల ను అనుగ్రహిస్తున్న ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరుడు. ఈ మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ముదుంబై వెంకట రమణ చార్యులు మాట్లాడుతూ భగవం తుని సృష్టిలో ప్రతిదానిలోనూ భగవం తుడు కలిగే ఉంటాడు. అన్నట్టుగా చెరుకు డలపై తిరునామాన్ని అలంకరించుకొని తన వ్యాపకత్వాన్ని ప్రకటిస్తున్నట్టుగా నేటి అలంకరణలో శ్రీవారు భక్తులను అనుగ్రహిస్తున్నారని అన్నారు.

## హరిలాల్ నాయక్ కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ అండ



**మహేశ్వరం, జనవరి 24 (నినాదం) :** శ్రీనాథ్ హఠాన్మరణం పట్ల తీవ్ర సంతాపం పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబాన్ని ఓదార్చిన రాఘవేందర్ రెడ్డి మాడ్గుల మండలం క్యాబా తండా గ్రామ పంచాయతీ పరిధిలోని బావోజీ తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. సీనియర్ నాయకులు, ఎస్టీ సెల్ మాజీ మండల అధ్యక్షులు హరిలాల్ నాయక్ కుమారుడు శ్రీనాథ్ హఠాన్మరణం తండావాసులను తీవ్రంగా కలచివేసింది. ఈ విషాద వార్త తెలుసుకున్న వెంటనే ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి బావోజీ తండాకు చేరుకుని శ్రీనాథ్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం హరిలాల్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... యువకుడి అకాల మరణం కుటుంబానికి తీరని లోటని అన్నారు. హరిలాల్ నాయక్ కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇలాంటి విషాదాలను ఎదుర్కొనేందుకు సమాజం మొత్తం కుటుంబానికి తోడుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్యాబా తండా సర్పంచ్ అనిల్, జరుపుల తండా సర్పంచ్ లఖ్యానాయక్, బాలు నాయక్, నర్సంపల్లి మాజీ సర్పంచ్ చందు నాయక్, రాజు, జైపాల్, రవీందర్?తో పాటు పెద్ద సంఖ్యలో తండావాసులు పాల్గొన్నారు. నాయకులు, గ్రామస్తులు కుటుంబ సభ్యులకు తమ సంతాపాన్ని తెలియజేస్తూ సంఘీభావం ప్రకటించారు. శ్రీనాథ్ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి దేవుడు మనోధైర్యం ప్రసాదించాలని పలువురు ప్రార్థించారు.

## చేవెళ్ల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పతనానికి నాంది!

**1వ వార్డు నుంచే మొదలైన రాజకీయ భూకంపం**

**సబితమ్మ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి దూత మల్లేష్**

**ఎన్నికల ముందే గెలుపు సంకేతం**



**మహేశ్వరం, జనవరి 24 (నినాదం) :** మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ చేవెళ్ల మున్సిపాలిటీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 1వ వార్డు మొండివాగుకు చెందిన కీలక కాంగ్రెస్ నాయకుడు దూత మల్లేష్తో పాటు ఊరెళ్ల గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు బండ్ల శ్రీనివాస్ తమ అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీకి గుడ్?బై చెప్పారు. మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్ర నగర్ ఇన్?చార్జి పట్లోల్ల కార్తీక్ రెడ్డి గారి సమక్షంలో దూత మల్లేష్ గులాబీ కండువా కప్పుకుని అధికార బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మల్లేష్?తో పాటు సుమారు 100 మంది అనుచరులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాం శంగా మారింది. ఈ సందర్భంగా దూత మల్లేష్ మాట్లాడుతూ... రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 1వ వార్డుతో పాటు మొత్తం చేవెళ్ల మున్సిపాలిటీలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన కాంగ్రెస్ పార్టీని గద్దె దించడమే లక్ష్యమని తెలిపారు. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీని విడిచి బీఆర్ఎస్?లో చేరుతున్న నాయకులు, కార్యకర్తలు పెరుగుతుండటం పార్టీ బలాన్ని సూచిస్తుందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ అజెండా అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణ రెడ్డి, మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ ఇన్?చార్జి దేశమల్ల ఆంజనేయులు, బ్యాగరి నర్సింలు, చాకలి కృష్ణ, ఊరడి రాం ప్రసాద్, చందు, ఊరడి నర్సింలు, మాధవ్ రెడ్డి, సునిగంటి విట్టలయ, రమేష్ తదితరులు పాల్గొన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీలో 1వ వార్డు నుంచే మొదలైన ఈ రాజకీయ మార్పు రాబోయే ఎన్నికలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో అన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

## '2026 విశాల తెలంగాణ' క్యాలెండర్ ఆవిష్కరణ

**డిజిటల్ యుగంలోనూ సంప్రదాయాల కొనసాగింపు**

**శుభసూచకం: మధు యాష్కి గౌడ్**

**మహేశ్వరం, జనవరి 24 ( నినాదం) :** టీ నగర్ క్యాంప్ ఆఫీస్?లో ఘనంగా కార్యక్రమం '2026 విశాల తెలంగాణ' నూతన సంవత్సర క్యాలెండర్?ను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మధు యాష్కి గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా ఆవిష్కరించారు. టీ నగర్?లోని మధు యాష్కి గౌడ్ క్యాంప్ ఆఫీస్?లో నిర్వహించిన ఈ కార్యక్రమం రాజకీయ, సామాజిక నేతలతో ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా మధు యాష్కి గౌడ్ మాట్లాడుతూ... నూతన సంవత్సర క్యాలెండర్ కేవలం తేదీల పుస్తకం కాదని, అది ఒక దిక్సూచిలాంటిదని పేర్కొన్నారు. ప్రతి రోజు తారీకు, శు



భకార్యాల నిర్వహణకు క్యాలెండర్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పూర్వకాలం నుంచి ఆచరిస్తూ వస్తున్న సంప్రదాయాలు, పద్ధతులు డిజిటల్ యుగంలోనూ ప్రజలకు అందుబాటులో ఉండటం శుభసూచకమని అభిప్రాయపడ్డారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా రూపొందించిన 'విశాల తెలంగాణ' క్యాలెండర్ ప్రజల జీవితాల్లో శుభారంభాలకు మార్గదర్శిగా నిలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. నూతన సంవత్సరం రాష్ట్ర ప్రజలకు శాంతి, సౌభాగ్యం, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాధవ నగర్ కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్?తో పాటు చంపపేట్ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, నోముల రవీందర్ గౌడ్, మద్ది చైతన్య రెడ్డి, ఉయ్యాల యాదయ్య గౌడ్ పాల్గొన్నారు. అలాగే హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ పూల నాగరాజు, పసుపులేటి నికేష్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా నేతలు పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, తెలంగాణ అభివృద్ధి కోసం ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## ఆరోగ్య మాత చర్చ్ ప్రారంభోత్సవంలో సబితా ఇంద్రారెడ్డి

**కేకే బస్తీలో ఘనంగా విలేజ్ సెంటినరీ సెలబ్రేషన్స్**

**మత సామరస్యానికి ప్రతీకగా కార్యక్రమం**

**మహేశ్వరం, జనవరి 24 (నినాదం) :** మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామపంచాయతీ పరిధిలోని కేకే బస్తీలో నూతనంగా నిర్మించిన ఆరోగ్య మాత చర్చ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ మాజీ మంత్రివర్యులు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చర్చ్ ప్రారంభోత్సవంతో పాటు నిర్వహించిన విలేజ్ సెంటినరీ సెలబ్రేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక కేంద్రాలు సామాజిక ఐక్యతను, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అన్ని మతాల మధ్య సామరస్యమే తెలంగాణ బలమని అన్నారు.



కేకే బస్తీలో నూతనంగా నిర్మించిన ఆరోగ్య మాత చర్చ్ గ్రామాభివృద్ధికి, ఆధ్యాత్మిక శాంతికి కేంద్రంగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. విలేజ్ సెంటినరీ సెలబ్రేషన్ సందర్భంగా గ్రామ చరిత్రను గుర్తు చేసుకుంటూ, రాబోయే తరాలకు ఐక్యత, సేవా భావాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్?ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో సాగాయి.

## అభివృద్ధిలో పాలేరు నంబర్ వన్..!

**109 మందికి రూ.38.70 లక్షల సీఎంఆర్?ఎఫ్ చెక్కుల పంపిణీ**

**మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి**



**పాలేరు జనవరి 24( నినాదం) :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మార్గనిర్దేశంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్రంలోనే నంబర్ వన్ స్థానంలో దూసుకెళ్తుందని మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్?చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం నగరం శ్రీనగర్ కాలనీలోని మంత్రి నివాసంలో తిరుమలాయపాలెం మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. మొత్తం 109 మంది బాధితులకు రూ. 38.70 లక్షల విలువైన చెక్కులను అందజేస్తూ పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.
సాగు, తాగునీటిలో అగ్రగామి. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.మంత్రి పొంగులేటి ప్రత్యేక చొరవతో పాలేరు నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తోందని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించిన ప్రజలు, రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ అదే తీర్పును పునరావృతం చేయాలని కోరారు.

**అంకితభావంతో పనిచేయాలి..**

నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు గ్రామాభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున, స్థానిక సంస్థల్లోనూ కాంగ్రెస్ ప్రాతినిధ్యం ఉంటే అభివృద్ధి మరింత వేగవంతంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న బెల్లం లారీ పట్టివేత

## రూ.11 లక్షల విలువైన బెల్లం, పట్టిక ను స్వాధీనం

**ఒకరు అరెస్ట్ : ఒకరు పరారు.. ఇరువురు పై కేసు నమోదు**



**పాలేరు జనవరి 24( నినాదం) :** మహారాష్ట్ర నుంచి ఏపీ కి అక్రమంగా తరలిస్తున్న బెల్లం లారీని నేలకొండపల్లి ఎక్సైజ్ సర్కిల్ పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారు.స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో శనివారం విలేకర్ల సమావేశంలో సీఐ సుంకరి రమేష్ వివరాలను వెల్లడించారు. శుక్రవారం రాత్రి మహారాష్ట్ర నుంచి అంధ్రప్రదేశ్ కు సారా తయారీ కి ఉపయోగించే నల్లబెల్లం తరలిస్తుండుగా. కూసుమంచి మండలం లోని నాయకుని గూడెం,వద్ద దాడులు చేసి పట్టుకున్నారు. అదే సమయంలో తనీఖీలు నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులకు అనుమానం కలగటంతో లారి ని తనీఖీ చేశారు. నల్లబెల్లం గా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్ర. షిర్డి లాతూరు జిల్లా కు చెందిన



షేక్ రసూల్ అనే లారీడ్రైవర్ ను అదుపులోకి తీసుకుని విచారిస్తుండుగా.కర్ణాటక లోని బీదర్ జిల్లా, బసవకల్యాన్ కు చెందిన వ్యాపారి సాహెబాఖాన్ పరారైయ్యాడు. ఆయన వద్ద నుంచి 21,420 కిలోల నల్లబెల్లం, 200 కేజీల పటిక, లారీ, మొబైల్ ను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ దాదాపు రూ. 11 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. లారీ విలువ సుమారు రూ. 10 లక్షల వరకు ఉంటుందని పేర్కొన్నారు. బెల్లం ను రెండు ఆటోలలో బెల్లం ను దిగుమతి చేస్తున్న విషయం ను గుర్తించినట్లు తెలిపారు. ఒకరిని అరెస్ట్ చేయగా.మరోకరు పరారైయ్యారని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో నేలకొండపల్లి ఎస్సై టి. లత, ట్రైనీ ఎస్సై పృధ్వీరాజ్, సిబ్బంది శ్రీనివాస్, రామారావు, వెంకటేశ్వర్లు, లాలు,హరిష్, బలరాం, సునీత, లక్ష్మి, సంపూర్ణ, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు,, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటు

**సొంత నిధులతో పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించిన, 1990 ప్రభుత్వ పాఠశాల బ్యాచ్**

**చేవెళ్ల జనవరి 24 (నినాదం):**
1990 చేవెళ్ల బాలుర ప్రభుత్వ పాఠశాల బ్యాచ్? విద్యార్థులు తమ పూర్వ విద్యాలయాలకు విరాళాలు అందించి, మౌలిక సదుపాయాల అభివృద్ధికి దోహదపడుతున్నారు.చేవెళ్ల బాలికల జిల్లా పరిషత్ పాఠశా,,ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లు, మౌలిక సదుపాయాలు, పాఠశాల ముందు రోడ్డు ఏర్పాటుకు చేవెళ్ల ప్రభుత్వ బాలుర పాఠశాల 1990 బ్యాచ్ 7తరగతి పూర్వ విద్యార్థులు మాజీ పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి బండారి చెన్నారెడ్డి, నవ చైతన్య స్కూల్ యాజమాన్యం ముప్వ అమరేందర్ యాదవ్, గడ్డం దయానంద్ దాతలు రూ. 10 లక్షలతో నిర్మాణం చేపట్టారు. విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి పాఠశాల బాగుకోసం దాతలు చేపట్టిన పనులను పలువురు అభినందించారు. దాతల సహకారాలు ఉంటేనే పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పదవి బాధ్యతలు చేపట్టిన నూతన ఉప కమిషనర్లు

**కుత్బుల్లాపూర్, జనవరి 24 (నినాదం) :** జిహెచ్ఎంసి పరిధి లో ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా జీడిమెట్ల, గాజులరామారం సర్కిళ్ల ఉప కమిషనర్లు నరసింహ, మల్లారెడ్డిలు బదిలీ అయిన విషయం తెలిసిందే. వారి ఇద్దరి స్థానాల్లో జీడిమెట్ల సర్కిల్ నూతన ఉప కమిషనర్ గా



డి. శంకర్ సింగ్, గాజులరామారం సర్కిల్ నూతన ఉప కమిషనర్ గా శ్రీపాద రామేశ్వర్ నియమితులయ్యారు. ఈ మేరకు వారు ఆయా సర్కిళ్లలో శనివారం బాధ్యతలు చేపట్టారు. అయితే వీరు శంకర్ సింగ్ యూసఫ్ గూడా సర్కిల్ నుంచి, శ్రీపాద రామేశ్వర్ నిజామాబాద్ నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు.

## నేడే శ్రీ చిత్తారమ్మ దేవి జాతర బ్రహ్మోత్సవాలు

**భక్తులకు అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ**





**కుత్బుల్లాపూర్, జనవరి 24 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం లో దశాబ్దాల క్రితం వెలసిన కొలిసిన భక్తుల పాలిటి కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ చిత్తారమ్మ దేవి జాతర బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా జరిపించుటకు ఆలయ కమిటీ ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు పూర్తి చేశారు. జనవరి 23 శుక్రవారం నుండి ప్రారంభమైన అమ్మవారి వేడుకలు ఆదివారం ప్రధాన ఘట్టమైన బోనాలు అత్యంత వైభవంగా నిర్వహించుటకు వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాటు చేశారు. జనవరి 25 ఆదివారం అమ్మవారి ప్రధాన ఘట్టమైన జాతర ఉత్సవాలలో భాగంగా ఉదయం మూడు గంటలకు అభిషేకం నాలుగు గంటలకు విజయ దర్శనం అనంతరం అమ్మవారికి తలంబ్రాలతో అమ్మవారి ప్రధాన పూజలు ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు అమ్మవారికి భక్తులు తమ మొక్కులు చెల్లించుకొనుటకు చేపట్టే బోనాల వేడుకలు ప్రారంభమవుతాయని మధ్యాహ్నం మూడు గంటలకు ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఊరేగింపు కార్యక్రమం గాజులరామారం గ్రామం నుండి శ్రీ చిత్తారమ్మ దేవి ఆలయం వరకు రోడ్డు పొడవునా పోతరాజుల ప్రదర్శనలు, శివసత్తుల నృత్యాలు ఉంటాయని వివరించారు. హైదరాబాద్ మహానగరం తో పాటు తెలంగాణలోని పలు ప్రాంతాలు జిల్లాల నుండి కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన వేలాది మంది భక్తులు శ్రీ చిత్తారమ్మ దేవి జాతరకు హాజరై తమ కుటుంబం పిల్లాపాపలు చల్లంగా చూడాలని అమ్మవారికి బోనాలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. ఈ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిపే విధంగా పోలీస్ శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని పర్యవేక్షిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకునుటకు ఏర్పాటు చేశారు. జాతర వేడుకలకు వచ్చే భక్తులకు అనారోగ్య సమస్యలు ఏర్పడితే వారికి కావాల్సిన వైద్య సౌకర్యం కల్పించుటకు స్థానిక ప్రభుత్వ వైద్యులు తాత్కాలికంగా వైద్యశాలను ఏర్పాటు చేసి వైద్యులను సిబ్బందిని నియమించారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 25 జనవరి 2026


## విద్యానగర్ కాలనీ 12వ వార్డులో

# ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



**కొత్తగూడెం, జనవరి24(నినాదం):** విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీ పరిధిలోని రామ్‌నగర్ ఏరియా 12వ వార్డులో పారిశుద్ధ్య సమస్యలపై ప్రజలు తెలిపిన వెంటనే వార్డు మెంబర్ మంగతాయారు స్పందించి గ్రామపంచాయతీ అధికారులకు వినతి పత్రం అందించారు. దీనిపై ఈవో ఆధ్వర్యంలో సానిటరీ వర్కర్లతో రామ్ నగర్ ఏరియాకు చేరుకున్న పంచాయతీ సిబ్బంది సమస్యను వెంటనే పరిష్కరించారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తున్న వార్డు మెంబర్ మంగతాయారు సేవలను పంచాయతీ అధికారులు అభినందించగా, సర్పంచ్ శాంతి శ్రీ 12వ వార్డు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి పూర్తిస్థాయి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఎలాంటి సమస్య వచ్చినా ప్రజల కోసం ముందుండి పనిచేస్తామని మంగతాయారు తెలిపారు.

## ఎన్నికల అధికారిగా లక్కినేని



**కొత్తగూడెం, జనవరి24(నినాదం):** ఈ నెల 30వ తేదీ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ పరిధిలో జరగనున్న ఎన్నికలకు గాను, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణను ఎన్నికల అధికారిగా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఉత్తర్వులు జారీ చేసింది. లక్కినేని సత్యనారాయణ గతంలో 2018 సంవత్సరంలో జరిగిన బార్ కౌన్సిల్ ఎన్నికలను కూడా ఎన్నికల అధికారిగా విజయవంతంగా నిర్వహించిన అనుభవం కలిగి ఉన్నాడు. ఎన్నికల నిర్వహణలో ఉన్న అనుభవం, నిష్పక్షపాతత్వం, పారదర్శకతపై ఉన్న విశ్వాసంతోనే ఈ బాధ్యతను మరోసారి అప్పగించినట్లు బార్ కౌన్సిల్ వర్గాలు వెల్లడించాయి. ఈ నియామకం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయవాదుల్లో సంతోషం వ్యక్తం చేశారు, ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా సాగుతాయనే నమ్మకాన్ని పలువురు న్యాయవాదులు వ్యక్తం చేస్తున్నారు.

## నీ ఇంటి స్థలం కోసమే నా పోరాటం..

**-టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి**

**-ఇండ్ల జాగాల ఉద్యమం లో సంఘాలన్నీ కలిసి రావాలి**



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 24 (నినాదం):** జర్నలిస్టుల ఇంటి జాగా సాధించే వరకు తమ ఉద్యమం ఆగదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో టిడబ్ల్యూజేఎఫ్ ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ సన్నాహ సమావేశంలో ఆయన ముఖ్యఅ తిథిగా పాల్గొని మాట్లాడుతూ, జర్నలిస్టుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమని అన్నారు. అవసరమైతే ఉద్యమాన్ని జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామ ని తెలిపారు. జర్నలిస్టుల ఇంటి జాగాల విషయంలో గత ప్రభుత్వా ల నిర్లక్ష్య వైఖరిని ఇకపై సహించేది లేదని ఆయన హెచ్చరించారు. జర్నలిస్టుల కుటుంబాలకు భద్రత, గౌరవం కల్పించే వరకు టిడబ్ల్యూ జేఎఫ్ పోరాటం నిరంతరం కొనసా గుతుందని పేర్కొన్నారు. ఈ సమా వేశంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి అదనపు సభ్యుల నియా మకం చేపట్టారు అనంతరం ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతో టి శ్రీనివాస్ మాట్లాడుతూ, జనవరి 26 ఉదయం 7:45 గంటలకు ప్రెస్ క్లబ్‌లో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు సభ్యులంద రూ తప్పనిసరిగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీబీజేఏ జిల్లా అధ్యక్షులు వంద నపు సామ్రాట్ గుప్తా, వీడియో గ్రాఫర్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, జిల్లా కోశాధికారి అర్వ పల్లి నాగేష్, జిల్లా కార్యదర్శి నాన బాల రామకృష్ణ, సంయుక్త కార్య దర్శి కుంభం రవికుమార్, టీబీజేఏ జిల్లా కోశాధికారి శ్రీధర్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొ న్నారు

## సోమాజిగూడ యశోద హాస్పిటల్‌లో రక్త రుగ్మతలకు చికిత్స

**-ఆరు సంవత్సరాల బాలుడికి ఆల్లోజెనిక్ బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ విజయవంతం**




**ఖమ్మం ప్రతినిధి: జనవరి 24 (నినాదం):** ఖమ్మం ప్రాంతానికి చెందిన ఆరు సంవత్సరాల బాలు డు ప్రతినెల రక్తస్రా వం అవుతూ, ప్లేట్లెట్‌లు తగ్గిపోవ డంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, తల్లిదండ్రులు సోమాజిగూడ యశోద హాస్పిటల్ ను సంప్రదించారు. అక్కడి వైద్య బృందం వెంటనే బోన్ మ్యారో పరీక్షలు నిర్వహించగా, బాలుడికి అప్లాస్టిక్ అనీమియాగా నిర్ధారణ అయింది. దీనికి యశోద హాస్పిటల్ లో ఆల్లోజెనిక్ బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ను విజయవంతం గా నిర్వహించామని, చికిత్స పూర్తై ఏడాది గడిచిన తర్వాత బాలుడి ఆరోగ్యం పూర్తిగా నిలకడగా ఉంద ని సోమాజిగూడ యశోద హాస్పిట ల్ కు చెందిన డాక్టర్ అశోక్ కుమార్ (హేమటాలజీ & బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ నిపుణులు) తెలి పారు. ఖమ్మంలో జరిగిన యశోద మెడికల్ సెంటర్ మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ, హేమటాలజీ, బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్, లుకేమియా, లింఫోమా, మల్టిపుల్ మైలోమా, అప్లాస్టిక్ అనీమియా, థలసేమియా, సికిల్ సెల్ డిసీజ్ వంటి రక్త రుగ్మతలకు పిల్లలు, పెద్దలు ఇద్దరికీ సమగ్ర చికి త్సలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటివరకు యశోద హాస్పిటల్స్‌లో 450కు పైగా బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్లు విజయ వంతంగా నిర్వహించామని, దేశ వ్యాప్తంగా ప్రపంచ స్థాయి హేమ టాలజీ సేవలు అందించడమే ల క్ష్యంగా యశోద హాస్పిటల్స్ ముం దుకు సాగుతున్నాయని తెలిపారు. ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ లో ప్రతి నెల నాలుగో మంగళవా రం హేమ్‌ఆంకాలజీ నిపుణ వైద్యులు అందుబాటులో ఉంటార ని చెప్పారు. సంప్రదించాల్సిన నంబ ర్: 70751 72575 ఈ కార్యక్రమం లో డాక్టర్ విక్రమ్ కుమార్తో పాటు యశోద హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధే లక్ష్యంగా

# అన్ని రంగాల్లో ముందుకు!

### ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**మహేశ్వరం, జనవరి 24 (నినాదం)** అభివృద్ధిని అజెండాగా తీసుకుని అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని ముందుకు నడిపించాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి స్పష్టం చేశారు. వెల్దండ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్‌ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి గారు అందజేశారు. పేద కుటుంబాల్లో పెళ్లిళ్లు భారంగా మారకూడదనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాలను మరింత పారదర్శకంగా అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. పేదింటి ఆడబిడ్డల ముఖాల్లో చిరునవ్వే ప్రభుత్వానికి అసలైన విజయం అని చెప్పారు. రైతులకు చేయూతడ ఉద్యానవన శాఖ కార్యక్రమాలుతదుపరి ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు కూరగాయల బుట్టలు, వ్యవసాయానికి అవసరమైన ఇతర సామగ్రిని ఎమ్మెల్యే అందజేశారు. రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలంటే వ్యవసాయానికి తోడ్పాటు తప్పనిసరి అని, అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ఆయన అన్నారు. సాగు రంగం అభివృద్ధి చెందితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు. రూ.4 కోట్లతో గానుగట్టు తాండ వద్ద బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపనఅభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా గానుగట్టు తాండ వద్ద రూ.4 కోట్ల నిధులతో నిర్మించనున్న బ్రిడ్జి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో తాండ ప్రాంత ప్రజలకు రాకపోకల సమస్యలు తీరనున్నాయని, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయని చెప్పారు. ఇది కేవలం బ్రిడ్జి కాదుడ ప్రాంత అభివృద్ధికి పునాది అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజలే మా బలండ అభివృద్ధే మా విధానంప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. మాటల్లో కాదుడ పనుల్లోనే అభివృద్ధిని చూపిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో వెల్దండ మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో సాగుతోందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా వద్దిరాజు జన్మదిన వేడుకలు

**కొత్తగూడెం, జనవరి 24(నినాదం):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలు శనివారం భద్రాద్రి జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఖమ్మం నుంచి భద్రాద్రికి చేరుకున్న రవిచంద్రకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి దంపతులు రవిచంద్రకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వీర తిలకం దిద్ది జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. పార్టీ కార్యాలయంలో గజమాల వేసి కేక్ కట్ చేసి వేడుకలను ఉత్సాహంగా జరిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు కూసాని వీరభద్రం, తుమ్మ శీను, పూర్ణచందర్ తదితరులు పాల్గొని రవిచంద్రకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ శ్రేణుల ఉత్సాహం, నినాదాలతో భద్రాద్రి జిల్లా పార్టీ కార్యాలయం సందడిగా మారింది.



## సైట్ విజిట్ టెండర్లపై అనుమానాలు

**- సిట్టింగ్ జడ్జి లేదా సిబిఐ విచారణ తప్పనిసరి**

**-టిబిజికెఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ**



**కొత్తగూడెం, జనవరి24(నినాదం):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో అమలవుతున్న సైట్ విజిట్ సర్టిఫికేషన్ సిస్టమ్ పేరుతో జరిగిన టెండర్ ప్రక్రియలు తీవ్రమైన అనుమానాలకు తావిస్తున్నాయని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ ఆరోపించారు. ఈ విధానం కింద ఇప్పటికే మంజూరు చేసిన లేదా ప్రస్తుతం ప్రాసెస్‌లో ఉన్న బొగ్గు, సౌర మరియు ఇతర అన్ని టెండర్లను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్తగూడెంలో పర్యటించిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జీ. కిషన్ రెడ్డిని సంఘ నాయకులు కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కాపు కృష్ణ మాట్లాడుతూడ సింగరేణి సంస్థ గత దాదాపు రెండు సంవత్సరాలుగా రెగ్యులర్ సీఎండి లేకుండా కొనసాగడం వల్ల సంస్థాగత తనిఖీలు బలహీనపడి, ఏకపక్షంగా, రాజకీయ ప్రభావంతో కూడిన నిర్ణయాలు తీసుకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రకాశం ఖని, శ్రీరాంపూర్ ఓబి, జైపూర్ పవర్ ప్లాంట్ టెండర్లతో సహా 2024 తర్వాత సింగరేణిలో తీసుకున్న అన్ని టెండర్లు, విధాన మార్పులు, సేకరణ నిర్ణయాలపై సుప్రీంకోర్టు లేదా హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో న్యాయ విచారణ జరిపించాలని, లేకపోతే పూర్తి స్థాయి సిబిఐ దర్యాప్తు చేపట్టాలని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో ప్రజా ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత కలిగిన కేంద్ర ప్రభుత్వం నామినేట్ చేసిన డైరెక్టర్లు మౌనంగా ఉండటం, నిష్క్రియాత్మకంగా వ్యవహరించడం తీవ్రంగా తప్పుబట్టదగినదని పేర్కొంటూ, వారి వైఫల్యానికి జవాబుదారీ చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా వెంకటేష్ ఖని కోల్ మైన్‌ను ప్రైవేట్ వ్యక్తులు లేదా సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు సహించబోమని, ఆ గనిని సింగరేణి కార్మికుల చేతుల మీదుగానే నడపాలని కాపు కృష్ణ స్పష్టం చేశారు. కార్మికుల భవిష్యత్తుతో చెలగాటమాడే నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ వినతిపత్రం సమర్పణ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాని వీరభద్రం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఏజెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ధారా రమేష్



**కొత్తగూడెం, జనవరి24(నినాదం):** కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ హాల్‌లో ఎల్ఐసి ఏజెంట్ అసోసియేషన్ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో సంఘ భవిష్యత్ కార్యాచరణపై చర్చించడంతో పాటు నూతన పదాధికారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ధారా రమేష్, ప్రధాన కార్యదర్శిగా మూడతనపల్లి శ్రీనివాస్ రావు, కోశాధికారిగా ఆకుల వీరస్వామి, గౌరవ అధ్యక్షులుగా మాదాసు శ్రీనివాస్ వ్యవహరించారు. సభలో భాగంగా మాదాసు శ్రీనివాస్ ని డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా, ఎండిఏ రెహ్మాన్ ని వరంగల్ డివిజన్ గౌరవ అధ్యక్షులుగా, పోలూరు సత్యనారాయణని ఇతర కీలక బాధ్యతలతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎల్ఐసి ఏజెంట్ల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి సంఘం మరింత బలోపేతంగా పనిచేస్తుందని తెలిపారు. సభ్యులంతా ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## క్రియేటివిటీ క్లబ్ కార్యక్రమంలో భాగంగా కంప్యూటర్ వితరణ



**అశ్వాపురం, జనవరి 24 : (నినాదం)** మండల పరిధిలోని మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రియేటివిటీ క్లబ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు విద్యాభివృద్ధి కోసం ఉచితంగా కంప్యూటర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా క్రియేటివిటీ క్లబ్ కోఆర్డినేటర్ శ్రీహరి సింగు మాట్లాడుతూ, ఈ కంప్యూటర్ ద్వారా విద్యార్థులు యానిమేషన్, మల్టీమీడియా వంటి ఆధునిక సాంకేతిక విద్యను నేర్చుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఇది విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు గోపి వరప్రసాద్, సంస్థ మెంటర్ ఖలీల్ మహ్మద్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమానికి హాజరైన అశ్వాపురం బిఆర్ఎస్ నాయకులు



**అశ్వాపురం,జనవరి 24 (నినాదం):** మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామపంచాయతీ సర్వేపాడు బంజర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కుంజా శ్రీను కుమార్తె కుంజా రమ్య. దురదృష్టవశాత్తు మృతి చెందగా, ఆమె దశదిన కర్మ కార్యక్రమానికి అశ్వాపురం మండల బిఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు. చిన్నారి చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు దైదా నారాయణరెడ్డి, సర్పంచ్ కోండ్రు సోమయ్య, ఉపసర్పంచ్ బొల్లినేని గణేష్, గాడిద మహేష్,తదితర నాయకులు పాల్గొన్నారు.

## గన్ని బ్యాగుల స్టాక్ పటిష్టంగా భద్రపర్చాలి

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**ఎం.ఎల్.ఎస్. పాయింట్ వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు**



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 24:(నినాదం):** జిల్లాలో ఉన్న గన్ని బ్యాగుల స్టాక్ పటిష్టంగా భద్రపర్చాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.

అదనపు కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫ రెన్స్ హాల్లో శనివారం గన్ని సంచుల స్టాక్ పై గోడౌన్ మేనేజర్ లతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లా డుతూ బంగ్లాదేశ్ నుంచి జూట్ సరఫరాకు ఆటంకాలు ఏర్పడ్డాయ ని, రాబోయే రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు గన్ని బ్యాగుల ఇబ్బం దులు రాకుండా మన రేషన్ షాపులు, గోడౌన్ నుంచి అందుబాటు లో ఉన్న స్టాక్ భద్రపర్చుకోవాలని అన్నారు. ప్రతి రేషన్ షాపు, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఎంత స్టాక్ సరఫరా చేశామో రికార్డు పరిశీ లించి గన్ని బ్యాగులు సరిగ్గా ప్యాకింగ్ చేసి రవాణా చేయాలని అన్నారు. రవాణ సమయంలో సంబంధిత వాహనాలను ఇతర అవసరాలకు వినియోగించడానికి వీలు లేదని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. గన్ని బ్యాగుల రవా ణా సమయంలో ఒక రూట్ లో చివరి రేషన్ షాపు నుంచి ముందు సేకరించాలని, ప్రతి రేషన్ షాపు నుంచి ఎం.ఎల్.ఎస్. పాయింట్ కు గన్ని బ్యాగులు తరలించాలని, అక్కడ రాత్రిపూట గన్ని బ్యాగుల స్టాక్ చోరీ కాకుండా జాగ్రత్తలు పా టించాలని, ఎం.ఎల్.ఎస్. పాయిం ట్ వద్ద సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూ చించారు. వానాకాలం లో ధాన్యం కొనుగోలు సక్రమంగా జరిగేందుకు రవాణా కాంట్రాక్టర్లు బాగా పని చేశారని అదనపు కలెక్టర్ ప్రశంసిం చారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, గోడౌన్ మేనేజర్ లు, రవాణా కాం ట్రాక్టర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## మార్నింగ్ వాక్ చేస్తూ ప్రచారం



**మధిర, జనవరి 24 (నినాదం):** ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మధిర నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజ్ ముఖ్య అతిధి గా మునిసిపల్ ఎన్నికల సందర్భంగా మధిర మున్సిపాలిటీ లోని రెండవ వార్డు నందు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను వివరిస్తూ, ఆరోగ్యారంటీ ల ద్వారా ప్రజలకు పడిన బాకీల గురించి తెలియపరుస్తూ, బాకీ కార్డులు పంచిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు. ప్రజలకు పడిన బాకీ గురించి వివరించి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని నిలదీయాలని, టిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటు వేస్తే మంచి జరుగుతుందని తెలియపరిచారు.